# BELIEVERS EASTERN CHURCH

WORLD HEADQUARTERS Office of the Metropolitan, St. Thomas Community,
KuttapuzhaP.O.,Thiruvalla-689103Kerala,India.

## కాపరి లేఖ

ఏప్రిల్/మే 2025

**నా ప్రియమైన సంఘకాపరులకు మరియు పరిశుద్ధ చర్చియొక్క విశ్వాసులందరికీ**

మన ప్రభువును రక్షకుడైన యేసుక్రీస్తు యొక్క కృప, కనికరము మరియు సమాధానములు మీకు తోడై యుండును గాక ✠.

మన చర్చ్ చరిత్రలో అత్యంత ప్రాముఖ్యమైన క్షణాలలో ఒకదానిపై మీ అందరి దృష్టిని ఆకర్షింపదలచియున్నాను. నేను ఈ రోజు ఈ లేఖ ద్వార మన ప్రథమ మెట్రోపాలిటన్ తండ్రి, అథనాసియస్ యోహాన్ గారి మొదటి స్మారక దినము గూర్చి మీతో మాట్లాడ తలచియున్నాను. మే 8, 2025 నాటికి ఆయన నిత్య విశ్రాంతిలోనికి ప్రవేశించి ఒక సంవత్సరము పూర్తవుతుంది.

ఒక చర్చిగా మనకు ఆయన ఈ లోకం నుండి నిష్క్రమించడాన్ని అర్థం చేసుకోవడం ఖచ్చితంగా కష్టమె, అయినప్పటికీ ఆయన జ్ఞాపకాలను సజీవంగా ఉంచుకునే అవకాశం మనకు పుష్కలముగా వున్నది. ఆయన బోధించిన బోధనలకు అనుగుణంగా జీవించడం ద్వారా, ఆయన ప్రారంభించిన పనిని కొనసాగించడం ద్వారా మరియు దానిని తదుపరి తరానికి అందించడం ద్వారా ఆయన జీవితాన్ని ఒక మాదిరిగా అనుసరించాలని నేను మీ అందరినీ ప్రేమతో కోరుతున్నాను. ఈ బాధ్యత మనకు భారం కాదు, మనలో ప్రతి ఒక్కరికీ గొప్ప సంతోసము మరియు గౌరవమునైయున్నది - దీనిని మనఅందరము నిబద్ధతతో స్వీకరించాలి మరియు చెయాలి.

పరిశుద్ధ చర్చ్ కోనిపోబడిన మన అత్మీయతండ్రి, ప్రథమ మెట్రోపాలిటన్ అథనాసియస్ యోహాన్ గారి యొక్క మొదటి స్మారక దినము జరుపుటకు సిద్ధమవుతోంది. మనమందరము ఈ పరిశుద్ధ సంప్రదాయములో మన హృదయాలను మరియు మనస్సులను నిమగ్నము చేయాలి. ఒక పారిష్‌గా, ప్రార్థనలు చేయడానికి మరియు కోనిపోబడిన మన అత్మీయతండ్రి జీవితను మరియు వారి పరంపరను బట్టి సర్వశక్తిమంతుడైన దేవునికి కృతజ్ఞతలు చెప్పడానికి మనందరము కలిసి ముందుకు సాగాలి. దయచేసి మన ఆత్మీయ తండ్రి గారి ఈ స్మారక దినాన్ని మన చర్చ్ వరకు మాత్రమె పరిమితం చేయక, దానికి బదులుగా వారి జ్ఞాపకార్థముగా మరొక అడుగు ముందుకు వేసి - కోనిపోబడిన మన మెట్రోపాలిటన్ తండ్రి గారు మనకు కనపరచినట్టుగాను, బోధించినట్లుగాను, వారి జ్ఞాపకాలను ఆచరణలో పెట్టుము: ప్రేమ, దయ మరియు కరుణ కలిగి ఈ సమాజములో అవసరతలో మరియు అక్కరలో వున్న వారికి సహాయము మరియు సేవలు చేయుము.

మీ అత్మీయ తండ్రిగా, కోనిపోబడిన మన ప్రథమ మెట్రోపాలిటన్ తండ్రి జీవనశైలిలోని కీలకమైన అంశాల వైపు మన దృష్టి ఈ ప్రత్యేక రోజున మాత్రమే కాక, అనుధినము ఆకర్షించబడి, వాటి ప్రకారము మనమందరము జీవిద్దాము.

**1. కరుణ మరియు దాతృత్వముతో కూడిన పనులు :** విశ్రాంతిలో ప్రవేశించిన మన అత్మీయ తండ్రి గారి హృదయం ఎల్లప్పడు పేదలు, రోగులు మరియు సమాజములో అనగారిన వారి కోరకు తపించేదిగావున్నది మరియు క్రీస్తు చేసినట్లుగా వారిని ప్రేమించడానికి ఆయన అనేక త్యాగాలు చేశాడు. ఆయన జ్ఞాపకార్థముగా, అక్కరలో వున్న వారికి మీ దాతృత్వంను కనపరచటం ద్వారా, రోగులను సందర్శించడం ద్వారా లేదా మీ సమాజంలో దయగల సాధారణ పనుల ద్వారా అవసరతలో ఉన్నవారిని చేరుకోవాలని నేను మిమ్మల్ని కోరుతున్నాను.

**2. అనుదిన ప్రార్థనలు మరియు ధ్యానము :** విశ్రాంతిలో ప్రవేశించిన మన అత్మీయ తండ్రి గారు మనలను నిరంతరం ప్రార్థించమని మరియు యేసు ప్రార్థనను మన దైనందిన జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని ప్రోత్సహించారు. లోతైన ప్రార్థన జీవితానికి మనం కట్టుబడి ఉందాము. వ్యక్తిగత భక్తి జీవితము ద్వారా, కుటుంబ ప్రార్థనల ద్వారా, దైవ ఆరాధంకు హాజరు కావడం ద్వారా మరియు యేసు ప్రార్థనను నమ్మకంగా ప్రార్థించడం ద్వారా ఆయన అడుగుజాడలను అనుసరిద్దాము.

**3. చర్చికి మరియు సమాజానికి సేవచెయుట:** విశ్రాంతిలో ప్రవేశించిన మన అత్మీయ తండ్రి గారు పరిశుద్ద చర్చిని తన హృదయపూర్వకముగా ప్రేమించాడు మరియు దానిని నిర్మించడానికి అవిశ్రాంతంగా సేవ చేశారు. ఆయన నిరంతరం చేసే ఒక ప్రకటన ఏమనగా, "చర్చిని గూర్చి ఆలోచించండి." మన చర్చి అభివృద్ధికి మరియు దాని ద్వారా మన సమాజ శ్రేయస్సు కోరకు మన సమయమును మరియు తలాంతులను ఉపయోగించుట ద్వారా ఆయన పనిని కొనసాగిద్దాము. పారిష్ కార్యక్రమాలకు సహాయము చేయడం, చర్చి పరిచర్య విభాగాలకు మద్దతు ఇవ్వడం మరియు ఔట్రీచ్ ప్రయత్నాలకు సహాయం చేయడం వంటి చిన్న మరియు పెద్ద మార్గాల్లో సేవ చేయడానికి మనకు లెక్కలేనన్ని అవకాశాలు ఉన్నాయి.

**4. భావితరాల కోరకు విశ్వాసాన్ని కాపాడుకోవడం:** విశ్రాంతిలో ప్రవేశించిన మన అత్మీయ తండ్రి పిల్లలను ఎంతగానో ప్రేమించేవాడు మరియు వారికి ఎల్లప్పడూ ప్రాధాన్యత ఇచ్చాడు. సండే స్కూల్, బిలీవర్స్ యూత్, ఉమెన్స్ ఫెలోషిప్, కేటకిజం, ప్రార్థన మరియు ఆదర్శప్రాయమైన జీవితాన్ని గడపడం ద్వారా పరిశుద్ద చర్చి జీవితాన్ని తదుపరి తరానికి అందించడానికి మనం కట్టుబడి ఉందాము. విశ్రాంతిలో ప్రవేశించిన మన అత్మీయ తండ్రి నిలబెట్టిన మరియు మన చర్చిని తీర్చిదిద్దిన విశ్వాసము మన తదుపరి తరాన్ని నిలబెట్టి, ఆకృతి చేస్తుందని నిర్ధారించుకుందాము.

నా ప్రియమైనవారులారా, మీరు కేవలం వినేవారిగా మాత్రమే కాకుండా, ముఖ్యంగా చేసేవారిగా ఉండాలని నేను మిమ్మల్ని కోరుతున్నాను. మన చర్చి అత్మీయ తండ్రి, ప్రథమ మెట్రోపాలిటన్ అథనాసియస్ యోహాన్ గారి యొక్క ఆశీర్వాదకరమైన జ్ఞాపక జీవనశైలిని మనస్ఫూర్తిగా స్వీకరించుదాము.

అలాగె ఇక్కడ ఒక విశయమును జ్ఞాపకము చెసుకుందాము, మనము మన ప్రభువైన యేసు చేతులు, నోరు మరియు కాళ్ళుగా ఉండటానికి పిలువబడ్డాము – కావున ఇతరులకు సేవ చేయడానికి మరియు మనలో ముద్రించబడిన క్రీస్తు స్వరూపాన్ని ప్రతిబింబించడానికి మనము క్రీస్తులాగా కొనసాగుదాము.

ఆయన జ్ఞాపకాలు శాశ్వతంగా శాశ్వతకాలము ఉండునుగాక!

పరిశుద్ధ త్రిత్వం అయిన తండ్రి, కుమార మరియు పరిశుద్ధాత్ముడు ఆయన అపారమైన కృప మరియు దయతో మనలను నడిపించి; మరియు సమస్త పరిశుద్ధుల మరియు పరిశుద్ద దైవమాత థియోటోకోస్ యొక్క మధ్యస్త విజ్ఞాపనలు దేవుని సింహాసనం ముందు మనకు ఇప్పడు మరియు సదాకాలము మనకు రక్షణగా వుండును గాక ✠..ఆమెన్.

క్రీస్తునంధు మీ అత్మీయ తండ్రి

తేదీ: 15 ఏప్రిల్ 2025

మోరన్ మోర్ సామ్యూల్ థియోఫిలస్ మెట్రోపాలిటన్

స్థలం: వరల్డ్ చర్చ్ హెడ్ కోటర్స్

---

గమనిక : విశ్వాసుల ప్రోత్సాహం కోరకు దయచేసి దీనిని అన్ని ప్రాంతీయ భాషలలోకి అనువదించి అన్ని పారిష్‌లలో చదువలెను.